నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

గురువారం 2 నవంబర్ 2023 | THURSDAY, NOVEMBER 2, 2023 | PEDDAPALLI | పేజీలు : 12 PAGES


# ధర్మపురి ప్రగతిసిరి

## తొమ్మిదిన్నరేండ్లలో ₹1700 కోట్లకుపైగా నిధులతో అభివృద్ధి

- సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి, మంత్రి ఈశ్వర్ కృషితో తిరిగిన దశ
- మారిన నియోజకవర్గ రూపురేఖలు
- పల్లెపల్లెనా ప్రగతి పరుగులు.. ఇంటింటికీ సంక్షేమ ఫలాలు
- ₹247.86 కోట్లతో ఎత్తిపోతల పథకాల నిర్మాణం
- నృసింహుడి క్షేత్రానికి మహర్దశ
- ₹141కోట్లతో టెంపుల్ సిటీగా మార్పు
- నియోజకవర్గ ప్రజల హర్షం

..మధ్యపేజీలో



### స్వరాష్ట్ర ఫలం.. నవశకం

ధర్మపురి దశ తిరిగింది. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రగతి పరవళ్లు తొక్కింది. నాటి సమైక్య రాష్ట్రంలో పూర్తిగా నిరాధారణకు గురై వెనుకబడిన ఈ ప్రాంతం, నేడు స్వరాష్ట్రంలో సిరిపురిగా మారింది. ప్రగతి ప్రదాత కేసీఆర్ సహకారం, మంత్రి ఈశ్వర్ కృషితో గడిచిన తొమ్మిదిన్నరేండ్లలోనే రూపురేఖలన్నీ మార్చుకొని ప్రగతికి చిహ్నంగా నిలుస్తున్నది. ఏకంగా ₹1700కోట్ల నిధులతో ప్రతి మూలన అభివృద్ధి ముద్రలు వేసుకొని సరికొత్తగా కనిపిస్తున్నది. ప్రధానంగా చెరువుల మరమ్మతు, చెక్‌డ్యాంలు, ₹247.86 కోట్లతో ఎత్తిపోతల పథకాల నిర్మాణంతో నీటి లభ్యత పెంచుకొని వ్యవసాయకంగా ఎంతో పురోగతి సాధించింది. ఇంకా నృసింహుడు కొలువైన ధర్మపురి క్షేత్రం ₹141కోట్లతో టెంపుల్‌సిటీగా మారుతుండగా, నియోజకవర్గ ప్రజల్లో హర్షం వ్యక్తమవుతున్నది.

– జగిత్యాల, నవంబర్ 1 (నమస్తే తెలంగాణ)

# ప్రజలే మా బలగం

పెద్దపల్లి రూరల్: పెద్దకల్వలలో బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి మంగళ హారతి ఇచ్చి, బొట్టుపెట్టి స్వాగతం పలుకుతున్న మహిళ



- మీ ఆశీర్వాదాలతో గెలుస్తాం
- కేసీఆర్ పాలనలో పేదోళ్లకు సంక్షేమ ఫలాలు
- ఢిల్లీ పార్టీలకు ఓటేస్తే గోస పడుతం
- పెద్దపల్లి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- జూలపల్లి మండలం వడ్కాపూర్‌ను చెందిన 500 మంది బీఆర్‌ఎస్‌లో చేరిక

.. 9లో



ధర్మపురిలో సీఎం కేసీఆర్ సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి ఈశ్వర్





# నేడు ధర్మపురికి సీఎం కేసీఆర్

- ప్రజా ఆశీర్వాద సభకు రాక
- లక్ష మంది ప్రజలు వచ్చే అవకాశం
- పూర్తయిన ఏర్పాట్లు
- వాహనాల పార్కింగ్ కోసం స్థలాల కేటాయింపు
- పరిశీలించిన మంత్రి కొప్పుల ఈశ్వర్
- నియోజకవర్గ నలుమూలల నుంచీ తరలిరావాలని పిలుపు

..మధ్యపేజీలో



సిద్ధమవుతున్న వేదిక



ప్రగతి రథ సారథి, బీఆర్‌ఎస్ అధినేత సీఎం కేసీఆర్ ధర్మపురి ప్రజాఆశీర్వాద సభకు సర్వం సిద్ధమైంది. గురువారం సాయంత్రం 4 గంటలకు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వేదికగా సభ నిర్వహించనుండగా, పార్టీ నాయకత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. నియోజకవర్గంలోని ఏడు మండలాల నుంచి దాదాపు లక్ష మంది హాజరయ్యే అవకాశం కనిపిస్తుండగా, బుధవారం ఏర్పాట్లను మంత్రి కొప్పుల ఈశ్వర్ పరిశీలించారు. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తరలిరావాలని పిలుపునిచ్చారు.

– ధర్మపురి, నవంబర్1

# ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి

- కేసీఆర్ పాలనలోనే అన్ని వర్గాలకు న్యాయం
- రామగుండం ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్
- ‘ఖని’లో ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

.. 9లో



కోల్‌సిటీ: ‘ఖని’లో మహిళా కార్యవర్గం ప్రతినిధిని సన్మానిస్తున్న రామగుండం బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్

# కేటీఆర్ దత్తత.. రామగుండానికి వరం

.. 11లో

- ఇటీవలి అమాత్యుడి ప్రకటనపై హర్షాతిరేకాలు • స్వాగతిస్తున్న నియోజకవర్గ ప్రజలు, కార్మికులు • కోరుకంటిని మళ్లీ గెలిపించుకుంటేనే మేలనే అభిప్రాయం • వారం క్రితం రాజకీయ విశ్లేషకుడు గోనె ప్రకాశ్‌రావు వ్యాఖ్యలపై ఆసక్తి

# గడపగడపకూ వెళ్లండి

అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించండి

.. 9లో



మంథనిలో మల్హర్ మండలం ఎడ్లపల్లి గ్రామస్తులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, ఈద శంకర్‌రెడ్డి

- కార్యకర్తలు నెలరోజులు సైనికుల్లా పనిచేయండి • బీఆర్‌ఎస్ విజయానికి కృషి చేయండి • మంథని నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ పిలుపు • గులాబీ పార్టీలోకి భారీగా చేరికలు



మంథని: మాట్లాడుతున్న జనార్దనానంద సరస్వతీ స్వామి సంస్మృతి ట్రస్టు చైర్మన్ సాయినాథ శర్మ

# వేదమే ఈ సృష్టికి మూలం

- జిల్లాకో వేదసభ, 100 మంది వేద పండితులుండాలి
- వేద విద్య రక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యం
- నేటి నుంచి నాలుగురోజుల పాటు విద్యార్థులకు పరీక్షలు
- జనార్దనానంద సరస్వతీ స్వామి సంస్మృతీ ట్రస్టు చైర్మన్ సాయినాథ శర్మ

..11లో